



# సిద్ధిపేట సంగారెడ్డి మెదక్

శుక్రవారం 12 డిసెంబర్ 2025 | పేజీలు : 10



# ప్రశాంతంగా తొలి విడత పోలింగ్

**జిల్లాలో మొదటి ఫేజ్ పోలింగ్ శాతం 88.46 %**

**మొత్తం 1,63, 148 ఓట్లలో పోలైన ఓట్లు 1,44,323**



# ఉంగరం గుర్తుకు ఓటు వేసి మరోసారి ఆశీర్వదించండి

## గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తా

## ఇంటింటి ప్రచారం లో

## బి ఆర్ ఎస్ అభ్యర్థి కరంట్ రాజగౌడ్

**కొల్చారం (ప్రజాజ్యోతి) డిసెంబర్ 11:** ఉంగరం గుర్తుకు ఓటెసి అత్యధిక మెజారిటీ తో రెండోసారి ఆశీర్వదించాలని కొల్చారం బి ఆర్ ఎస్ సర్పంచ్ అభ్యర్థి కరెంటు రాజా గౌడ్, మాజీ సర్పంచ్ కరెంట్ ఉమా రాజా గౌడ్ ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. జిల్లాలోని మూడో విడత ఎన్నికలు జరగనున్న కొల్చారంలో రెండవ రోజు గురువారం ఇంటింటికి తిరుగుతూ ఆప్యాయంగా పలకరిస్తూ... చేసిన అభివృద్ధి పనులను తెలుపుతూ బి ఆర్ఎస్ పార్టీ తరఫున మరోసారి అవకాశం ఇచ్చినందున ఓటేసి గెలిపించాలని అభ్యర్థించారు. ఇంటింటి ప్రచారంలో వార్డు సభ్యుల అభ్యర్థులు ఎర్రోళ్ల శ్రీనివాస్, కోరంపల్లి గోపి, ఎండుగుల అంజనీపుత్ర కృష్ణ, మంగళ సిద్దు, చింతల కృష్ణ, వనమాల శ్రీధర్, సాతేల్లి షేకులు, నీరుడి శివయ్య, వల్లె కిరణ్, గడ్డం యాదగిరి, దుర్గా ప్రసాద్ గౌడ్, ఆశమొల్ల సత్యనారాయణ, బిఆర్ఎస్ పార్టీ నాయకులు ముత్యం ప్రవీణ్ కుమార్, నింగోళ్ల చెన్నయ్య, చౌరీ గారి చిన్న రాములు, చౌరీ గారి భాస్కర్, పాంద్ర వెంకటేశం, శ్రీనివాస్, లంబాడి శ్రీనివాస్, అర్కెల నాగయ్య, గ్యాస్ కృష్ణ, నేరెళ్ల చంటయ్య, ఆశన్న గారి ఆంజనేయులు, సొసైటీ చైర్మన్ మనోహర్, గుండు లక్ష్మి నారాయణ,దోమకొండ సత్యనారాయణ, బొల్లి శేఖర్, ముత్యం అనిల్, ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.



# ప్రశాంతంగా తొలి విడత పోలింగ్

## జిల్లాలో మొదటి ఫేజ్ పోలింగ్ శాతం 88.46 %

## మొత్తం 1,63, 148 ఓట్లలో పోలైన ఓట్లు 1,44,323

## మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్



**మెదక్ (ప్రజాజ్యోతి ) డిసెంబర్ 11 :** గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో మొదటి ఫేజ్ ఎన్నికల పోలింగ్ 88.46% శాతం నమోదు అయింది. పాపన్నపేట, టేక్మాల్, హవేలి ఘనపూర్, పెద్ద శంకరంపేట, రేగోడు, అల్లాదుర్గ్ రూరల్ మండలాల్లో గురువారం పోలింగ్ నిర్వహించారు.

**మొదటి విడత గ్రామపంచాయతీ**

సర్పంచ్ ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించడం జరిగిందని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు.

ఆరు మండలాల్లో కలిపి మొత్తం 1,63,148 ఓట్లు ఉండగా, 1,44,323 పోల్ అయ్యాయి. మధ్యాహ్నం ఒంటి గంట తర్వాత పోలింగ్ ముగిసే సమయానికి 88.46 %శాతం పోలింగ్ నమోదు అయింది.మండలాల వారిగా ఓటర్లు.. నమోదు అయిన పోలింగ్ శాతం.

అల్లాదుర్గ్ రూరల్ మండలంలో మొత్తం ఓటర్లు 23,555 మంది ఉండగా,20,784 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. 88.24 %శాతం నమోదు అయింది.

హవేలీ ఘన్పూర్ మండలంలో మొత్తం ఓటర్లు 29,646 మంది ఉండగా, 26,328 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. 88.81 %శాతం నమోదు అయింది.

పాపన్నపేట మండలంలో మొత్తం ఓటర్లు 36,213 మంది ఉండగా, 32,176 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. 88.85%శాతం నమోదు అయింది.

రేగోడు రూరల్ మండలంలో మొత్తం ఓటర్లు 18,747మంది ఉండగా, 17,085 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. 91.13 %శాతం నమోదు అయింది.

శంకరంపేట (ఎ ) మండలంలో మొత్తం ఓటర్లు 28,254 మంది ఉండగా, 24,543 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. 86.87 %శాతం నమోదు అయింది

టేక్మాల్ మండలంలో మొత్తం ఓటర్లు 26,733 మంది ఉండగా, 23,407 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. 87.56% శాతం నమోదు అయిందన్నారు.





# భారతీయ రాష్ట్ర సమితి అభ్యర్థులను భారీ విజయంతో గెలిపించండి

## మాజీ ఎమ్మెల్యే మహా రెడ్డి భూపాల్ రెడ్డి

**కల్హే ర్. 11. డిసెంబర్ ప్రజా జ్యోతి** సంగారెడ్డి జిల్లాలోని కల్హేర్ మండల పరిధిలోని అన్ని గ్రామ పంచాయితీల్లో బీఆర్ఎస్ పార్టీ బలపర్చిన సర్పంచ్, వార్డు సభ్యులను గెలిపించాలని మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి కోరారు. గురువారం మండల పరిధిలోని ఇందిరానగర్, కల్హేర్, మాసాన్ పల్లి, మహదేవ్ పల్లి,, రాపర్తి. మీరఖాన్ పేట్. మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి మాట్లాడుతూ అన్ని రకాల సకల సదుపాయాలతో .బీసీ.మైనార్టీ ఎస్సీ. ఎస్టీ. అన్ని రకాల వర్గాలకు అభివృద్ధి పథంలో నడిపించిన ప్రభుత్వం టిఆర్ఎస్ అని గ్రామాల్లో ఉన్న ప్రజలు న్యాయ నిర్ణయాలు గా.బి.ఆర్ఎస్ పార్టీ నాయకులకు అఖండ విజయం సాధించి పెట్టాలని ఆయన ప్రజలకు కోరారు. గ్రామాల్లో ఆయన ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు రాంసింగ్, నాయకులు రాములు, పెరుమాళ్ళ. బాలయ్య, నరసింహ గౌడ్ పార్టీ కార్యకర్తలు సీనియర్ నాయకులు పాల్గొన్నారు

# అతి చిన్న వయసు గల ఏకగ్రీవ సర్పంచ్: వినోద్



**సిర్గాపూర్ డిసెంబర్ 11(ప్రజాజ్యోతి):** సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండల పరిధిలోని గైరాన్ తండా గ్రామ పంచాయతీ గతంలో ఏర్పడింది. రెండవ సారీ ఎన్నికలు జరుగుతుండగా రెండవ సర్పంచ్ ఏకగ్రీవంగా 25 ఏళ్ల యువకుడు మాస్టర్ డిగ్రీ చదివిన రాథోడ్ వినోద్ మూడు తండాల ప్రజలను ఏకం చేసి ఏకగ్రీవ సర్పంచ్ గా ఎన్నుకున్నారు. బుధవారం ఎన్నికల అధికారాలు అధికారికంగా ఏకగ్రీవ సర్పంచ్ గా రాథోడ్ వినోద్ కు ఉప సర్పంచ్ గా శాంతి బాయిలకు సర్టిఫికెట్ అందించారు. ఈ సందర్భంగా యువ సర్పంచ్ మాట్లాడుతూ...నాపై నమ్మకం, ప్రేమ, అభిమానంతో ఏకగ్రీవంగా ఎన్నుకోవడానికి సహకరించిన గైరాన్ తాండ, లొంక తండా, పటేల్ తండా గ్రామ ప్రజలకు, తండాల పెద్ద మనుషులకు, యువకులకు, మహిళలకు పేరు పేరునా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. మీరు నాపై పెట్టిన నమ్మకాన్ని ఇంత చిన్న వయసులో నాకు ఈ పెద్ద అవకాశం అందించిన మీకు ఎప్పటికీ మర్చిపోనని, గ్రామ పంచాయతీ అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తానని అన్నారు. గ్రామంలో ఏ సమస్య వచ్చినా ప్రజలకు అండగా ఉంటానని ప్రజలే నాకు ఆరాధ్య దైవం అని తెలిపారు.

# పాఠశాల పాత భవనానికి మరమ్మత్తులు చేపట్టిన కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలి

## విద్యార్థులను పట్టించుకోకుండా వెళ్లిపోయిన ఎంఈఓను సస్పెండ్ చేయాలి సతీష్

**నారాయణఖేడ్ డిసెంబర్ 11 (ప్రజా జ్యోతి)** నారాయణఖేడ్ డివిజన్ కేంద్రంలో ఉన్న మండల పరిషత్ బాలికల పాఠశాల పాత భవనంకు మలమ్మత్తులు చేపట్టిన కాంట్రాక్టర్ పైన చర్యలు తీసుకోనీ,స్థానిక ఎంఈఓ విశ్వనాథ్ను వెంటనే సస్పెండ్ చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు కిందిదొడ్డి సతీష్ మాట్లాడుతూ... నారాయణఖేడ్ డివిజన్ కేంద్రంలో ఉన్న మండల పరిషత్ బాలికల పాఠశాల పాత భవనంకు సరిగ్గా మరమ్మత్తులు చేపట్టకపోవడంతో పెచ్చులూడి విద్యార్థుల పైన పడి స్వల్ప గాయాలయ్యాయి. విద్యార్థులకు గాయాలైన విద్యార్థుల బాగోగులు తెలుసుకోకుండా స్థానిక ఎంఈఓ నామమాత్రాన వచ్చి వెళ్లడం సరైన పద్ధతి కాదన్నారు. విద్యార్థుల నెత్తి మీద పెచ్చులుడి పడడంతో ఏడ్చుకుంటూ విద్యార్థులు బయటకు వచ్చిన పరిస్థితి ఉంది కొంత మందికి నెత్తి పగిలి



రక్తం వచ్చిన ఆసుపత్రికి తీసుకు వెళ్లకపోవడం అనేది స్థానిక ఎంఈఓ ఎంత నిర్లక్ష్యంగా ఉన్నాడు అనేది అర్థమవు తుందన్నారు.అక్కడ ఉన్న ఉపాధ్యాయ సిబ్బంది మాత్రమే రక్తం వచ్చిన విద్యార్థులను ఆయింట్మెంట్ పెట్టిన పరిస్థితి ఉంది. కాబట్టి విద్యార్థుల పట్ల నిర్లక్ష్యం వహించిన స్థానిక ఎంఈఓ విశ్వనాథ్ను వెంటనే సస్పెండ్ చేయాలన్నారు.మేము గతంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో సర్వేలు చేసి అధికారుల దృష్టికి తీసుకెళ్లిన నిర్లక్ష్యం వహిస్తున్న ఇలాంటి అధికారులు ఉండడంవల్ల ఇలాంటి సంఘటనలు జరుగుతూనే ఉంటాయని వెంటనే ఆయనను సస్పెండ్ చేసి మంచి అధికారిని నియమించాలని కోరుతున్నామన్నారు. అదేవిధంగా పాత భవనానికి సరిగ్గా మరమ్మత్తులు చేపట్టని కాంట్రాక్టర్ పైన వెంటనే చర్యలు తీసుకోని. ఇంకా వేరే తరగతి గదులలో కూడా పెచ్చులూడే అవకాశం ఉంది కాబట్టి తగిన జాగ్రత్తలు తీసుకొని విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కదుగకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ డివిజన్ నాయకులు స్వరాజ్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి పంచాయతీ పై కాంగ్రెస్ జెండా ఎగురాలి





## కాంగ్రెస్ పార్టీతోనే గ్రామాల అభివృద్ధి

## కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించండి

## ఎన్నికల ప్రచారం లో నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి

**కొల్చారం డిసెంబర్ 11:( ప్రజాజ్యోతి)** స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించుకుంటే గ్రామాలు అభివృద్ధి పథంలో ముందుకెళ్తాయని కాంగ్రెస్ పార్టీ నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి అన్నారు. గురువారం నాడు మండల పరిధిలో కిష్టాపూర్ ,రాంపూర్, చిన్నగణాపూర్, సంగాయిపేట, రంగంపేట, తుక్కాపూర్, పైతర, కోనాపూర్ , ఎనగండ్ల గ్రామాలలో సుడిగాలి పర్యటన చేసి కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులకు మద్దతుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా రాజిరెడ్డి మాట్లాడుతూ అధికార పార్టీ అభ్యర్థులు సర్పంచ్లు అయితే అధికారంలో ఉన్నాం కాబట్టి అధిక నిధులు రావడానికి ఆస్కారం ఉంటుంది కిష్టాపూర్ గ్రామం చాలా వెనుకబడి ఉంది కిష్టాపూర్ గ్రామానికి మెయిన్ రోడ్డు నుండి లింక్ రోడ్డు కావాలని అభ్యర్థించినారు అలాగే ఇప్పుడున్న బీటీ రోడ్డు పూర్తిగా ధ్వంసం అయింది కాబట్టి దాన్ని కూడా బాగు చేసేసి గుడి నిర్మాణ ఆలయ కమిటీ వేసుకొని గుడి నిర్మాణాన్ని కూడా పూనుకుంటామని అలాగే స్కూలు పదో తరగతి వరకు అప్ గ్రేడ్ చేయిస్తానని మరి గ్రామంలో సిసి రోడ్లకి మురికి కాలువలకి అత్యధిక నిధులు కేటాయిస్తానన్నారు. కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి నాగుల గారి ప్రవళిక మల్లేశం గౌడ్ బ్యాట్ గుర్తుపై అత్యధిక ఓట్లు వేసి గెలిపించినట్లయితే ఇవన్నీ సాధ్యమైతాయి కాబట్టి దయచేసి అందరూ కూడా ప్రవళిక మల్లేశం గౌడ్ తరఫునున్న వార్డు మెంబర్లు గెలిపించాలని ప్రజలను కోరారు.

# ఓటు కోసం తరలివచ్చిన పల్లె ఓటర్లు

## సాఫీగా కొనసాగుతున్న పోలింగ్ ప్రక్రియ

## పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ పి. ప్రావీణ్య






**సంగారెడ్డి, డిసెంబర్ 11 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి** :- జిల్లాలో తొలి విడత గ్రామ పంచాయతీ ఎన్నికల పోలింగ్ గురువారం ఉదయం 7.00 గంటలకు కట్టుదిట్టమైన భద్రతా, పరిపాలన ఏర్పాట్ల నడుమ ప్రారంభమైంది. చలి తీవ్రతను లెక్క చేయకుండా ఓటు హక్కును వినియోగించుకునేందుకు ఓటర్లు పెద్ద సంఖ్యలో పోలింగ్ కేంద్రాలకు తరలివచ్చారు. పలు పోలింగ్ కేంద్రాల్లో ఉదయం నుంచే ఓటర్లు బారులు తీరి నిలబడటంతో ఉత్సాహపూరిత వాతావరణం నెలకొంది.జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి. ప్రావీణ్య తాళ్లపల్లి గ్రామంలోని పోలింగ్ కేంద్రాన్ని సందర్శించి పోలింగ్ ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె పోలింగ్ బూత్‌లోని ఓటర్ కంపార్ట్మెంట్, బ్యాలెట్ బాక్స్ సీల్, పోలింగ్ ఏజెంట్ల హాజరు, క్యూలైన్ నిర్వహణ, వికలాంగుల కోసం ఏర్పాటు చేసిన సౌకర్యాల%ష్ట్ర%ను పరిశీలించారు. ఓటర్లు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా జిల్లా యంత్రాంగం అన్ని చర్యలు తీసుకున్నట్లు కలెక్టర్ ఈ సందర్భంగా తెలిపారు.



## ఎన్నికల వ్యయం, నియమావళిపై అవగాహన: ఎంపీడీఓ

**సిర్గాపూర్ డిసెంబర్ 11(ప్రజాజ్యోతి):** సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండల కేంద్రంలోని రైతు వేదికలో గురువారం గ్రామ పంచాయతీ ఎన్నికలపై అభ్యర్థులకు ఎన్నికల ప్రవర్తన నియమావళి, ఎన్నికల వ్యయంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఎన్నికల వ్యయం అసిస్టెంట్ అరుణ్ కులకర్ణి మాట్లాడుతూ...సర్పంచ్ అభ్యర్థులు రూ 1.50 లక్షలు, వార్డు సభ్యులు రూ. 30వేలు లోపు ఖర్చు చేయాలన్నారు. విహనిర్వాహణ ఖాత వివరాలను ఎన్నికలు ముగిసిన వెంటనే సమర్పించాలన్నారు. ఇందులో ఎంపీడీఓ, అధికారులు ఉన్నారు.

## కాంగ్రెస్ కంచుకోట కాల్ అక్కల్

## త్రిముఖ పోటీలో ఎవరిది విజయం. .?

### - ఒకే పార్టీ నుంచి ఇద్దరు అభ్యర్థులు

### కాంగ్రెస్ పార్టీ నుంచి ఇద్దరు పోటీ బిఆర్ఎస్ పార్టీ నుంచి ఒకరు పోటీ ఈ పార్టీల విజయం ఎవరిది

**మనోహరాబాద్, డిసెంబర్ 11( ప్రజా జ్యోతి )** మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలంలోని మేజర్ గ్రామపంచాయతీ అయినా కలకల్లో కాంగ్రెస్ పార్టీ వర్గాలతో ఇద్దరు బరిలో ఉన్నారు. టిఆర్ఎస్ పార్టీ ఒకరు బర్లో ఉండటంతో ఇతరులు మరికొందరు ఉన్న పారిశ్రామిక ప్రాంతం కావడంతో డి అంటే డి అంటే సై అంటున్నారు. కాంగ్రెస్ పార్టీ నుంచి ఒక మైనంపల్లి వర్గం బర్రి ఉండగా, టిఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరి గజ్వేల్ నియోజకవర్గం నర్సారెడ్డి వర్గంలో చేరి బరిలో ఉన్న పురం రవి మరొక్కరు. వీరిద్దరి మధ్యలో టిఆర్ఎస్ పార్టీ బలపరిచిన మరో వ్యక్తి తుమ్మల వెంకటేశ్వర్ బార్ లో ఉన్నారు. ఈ ముగ్గురు చదరంగం వరకు చేరుతుందనే ప్రజల ఉత్కంఠ రేగుతుంది. రోజువారీగా ఓటర్లను మజ్జిగ చేసుకుని మహిళలకు 300 మగవారికి 500 ఇస్తూ రోజు ప్రచారం చేయించి ఓటర్లను ఎక్కడ లేకుండా ప్రలోభాలను గురి చేస్తున్నారు. ఈ విషయం గమనిస్తే ఓటుకు నోటు గుర్తుకొస్తుందని పలువురు ఆరోపిస్తున్నారు. పారిశ్రామిక ప్రాంతం కావడంతో డి అంటే డి అంటున్నారు. అభ్యర్థులు ఓ వర్గం వ్యక్తి గాలిలోనే బెలూన్ గుర్తులే నిలిచారు. ఓటర్ల మభ్యపెడుతూ రోజువారిగా కూలీలుగా పని చేయించుకుంటున్నారని కాలాకల్ గ్రామ ప్రజలు ఆరోపిస్తున్నారు.